విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

బుధవారం 25 సెప్టెంబర్ 2024 8 పేజీలు

సమర్థతకే పట్టం

- ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్‌గా దామచర్ల సత్య
- ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ చైర్మన్‌గా నూకసాని
- జిల్లాకు సముచిత స్థానం
- హర్షం వ్యక్తం చేస్తున్న టీడీపీ శ్రేణులు

దామచర్ల సత్య

నూకసాని బాలాజి

విశాలాంధ్ర బ్యూరో- ఒంగోలు : కూటమి ప్రభుత్వం ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో ప్రకాశం జిల్లాకు సముచిత స్థానం లభించింది. ఎప్పుడా ఎప్పుడా అని ఎదురు చూస్తున్న ఈ పదవుల్లో కీలకమైన 20 కార్పొరేషన్ చైర్మన్‌ల పేర్లను మంగళవారం ప్రకటించారు. ఈ జాబితాలో ప్రకాశం జిల్లాకు చెందిన దామచర్ల సత్యకు ఏపీ మారిటైమ్ బోర్డు కార్పొరేషన్ చైర్మన్ పదవి, అదే విధంగా ఒంగోలు పార్లమెంట్ జిల్లా అధ్యక్షులుగా ఉన్న నూకసాని బాలాజీకి ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి దక్కింది. బీజేపీకి కేటాయించిన ఒక చైర్మన్ పదవి, జిల్లాకు చెందిన లంకా దినకర్‌ను వరించింది. 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్‌గా ప్రకటించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత తొలిసారి ప్రకటించిన జాబితాలో జిల్లాకు చెందిన ముగ్గురికి అవకాశం దక్కడంతో తెలుగుదేశం, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ, ఎస్టీ, మైనార్టీ, ఓసీ ఎస్టీలకు సమతూకంలో కార్పొరేషన్ పదవులు దక్కాయి. ప్రభుత్వం కార్పొరేషన్ చైర్మన్‌ల పదవులు ప్రకటించిన వెంటనే జిల్లాకు చెందిన టీడీపీ ముఖ్యనేతలందరూ దామచర్ల సత్య ఇంటికి వెళ్లి బొకేలు ఇచ్చి అభినందనలు తెలిపారు. అదే విధంగా పలువురు నూకసాని బాలాజీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. దామచర్ల సత్య ఇంటి ముందు పార్టీ శ్రేణులు బాణసంచా పేల్చి హర్షం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో కష్టపడి పనిచేయడంతో పాటు పార్టీ ఇబ్బందుల్లో కూడా పార్టీని అంటిపెట్టుకొని ఎన్నో త్యాగాలు చేసిన వారికి కూటమి ప్రభుత్వం సముచిత స్థానం కల్పించారని టీడీపీ నేతలు వెల్లడిస్తున్నారు.

సత్య సేవలకు గుర్తింపు

మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన దామచర్ల సత్య చంద్రబాబు నాయుడుకి నారా లోకేష్‌కు విధేయునిగా గుర్తింపు పొందారు. కొండేపి నియోజకవర్గంలో టీడీపీ తరపున పోటీ చేసిన మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి గెలుపులో కీలకపాత్ర పోషించారు. అదే విధంగా ఉత్తరాంధ్ర జిల్లాలైన విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల ఇన్‌చార్జిగా దామచర్ల సత్య వ్యవహరించారు. సత్య చేసిన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం కీలకమైన ఏపీ మారిటైమ్ బోర్డు (వాడరేవులు జలరవాణా) కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రకటించింది.

నమ్మకానికి పట్టం

ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షునిగా పార్టీ కష్టకాలంలో నియమించబడి సేవలందించిన నూకసాని బాలాజీకి ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ప్రకటించారు. నూకసాని బాలాజీ యాదవ సామాజికవర్గానికి చెందిన వ్యక్తి. ఉన్నత విద్యను అభ్యసించారు. పార్టీలో నమ్మకమైన వ్యక్తి. వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను అనేక ఇబ్బందులకు గురిచేసిన విషయం విదితమే. ఆ సమయంలో నూకసాని బాలాజీ పార్టీ బాధ్యతలు చేపట్టి తన స్థాయిలో పార్టీకోసం కృషి చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఏదో ఒక నియోజకవర్గం నుంచి పోటీకి అవకాశం కల్పించాలని అధిష్టానాన్ని కోరినప్పటికీ కొన్ని రాజకీయ సమీకరణల వలన సాధ్యపడలేదు. దీంతో బాలాజీకి కార్పొరేషన్ చైర్మన్ పదవి కేటాయించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమర్ధులకే కార్పొరేషన్ చైర్మన్ పదవులు ప్రభుత్వం ప్రకటించిందని పలువురు బాలాజీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

'గుండ్లకమ్మ' గేటు కొట్టుకుపోయినా

పట్టించుకోలేదు

- దుర్మార్గంగా గతంలో వైసీపీ ప్రభుత్వ తీరు
- సాగునీటి ప్రాజెక్టులపై ఎన్డీయే ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ
- పూర్తిగా పొగాకు పంట కొనుగోలు చేస్తాం
- మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడి

సాగునీటి ప్రాజెక్టులను రాష్ట్రంలో గత ప్రభుత్వ పాలకులు నిర్లక్ష్యం చేశారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం వెల్లంపల్లి పొగాకు బోర్డుకు చేరుకున్న మంత్రి గొట్టిపాటి పొగాకు కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. పూర్తి స్థాయిలో రైతుల పంట కొనుగోలుకు అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో గుండ్లకమ్మ ప్రాజెక్టు గేటు రిపేరు పనులను స్థానిక రైతు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. సాగు నీటి ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు భరోసా కల్పించారు.

2లో

- విశాలాంధ్ర, ఒంగోలు

పారిశుధ్య కార్మికులకు

ఆరోగ్య భద్రత కల్పిస్తాం

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర - ఒంగోలు : పారిశుధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా భరోసా కల్పించారు. మంగళవారం ఒంగోలు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో 'స్వచ్ఛతా హి సేవ'లో భాగంగా ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్, ఒంగోలు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల కుటుంబ సభ్యులకు మంగళవారం ఉచిత మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావులతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. సభలో కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17నుంచి నుండి అక్టోబర్ 2వరకు 'స్వచ్ఛతా హి సేవ' కార్యక్రామాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలోఆస్టర్ రమేష్ హాస్పిటల్ సీఈఓ డా.నితిన్, ఒంగోలు కొర్పోరేషన్ ఉప మేయర్ వేమూరి బుజ్జి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వేంకటేశ్వర రావు, డాక్టర్ సురేశ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజలు మెచ్చేలా

పురపాలక సంఘం పనితీరు

మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల ప్రజలు మెచ్చేలా పురపాలక సంఘంలో సమస్యలను పరిష్కరిస్తూ 100 రోజుల పరిపాలన పూర్తి చేశామని మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ నిర్మల్‌కుమార్ మాట్లాడుతూ బాపట్లలో 100 రోజుల పాలనలో జరిగిన అభివృద్ధి గురించి ప్రతి ఇంటింటికి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తిరిగి తెలిపారన్నారు. వృద్ధాప్య పెన్షన్ రూ.7000 వికలాంగుల పెన్షన్ రూ.6000 మొదటి నెల ఇవ్వడం,అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకువచ్చి రోజుకి 400 మందికి భోజన వసతి కల్పిస్తున్నామన్నారు.స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కొరకు పట్టణంలో ఉన్నా ప్రధాన డ్రైనేజీలను పూడిక తీత పనుల నిమిత్తం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పురపాలక శాఖ మంత్రి పి.నారాయణతో మాట్లాడి రూ.68 లక్షలు మంజూరు చేశారని పేర్కొన్నారు. విజయవాడ, రేపల్లె ప్రాంతాల్లో వరద ముంపుకు గురైన ప్రాంతాలకు పురపాలక సంఘం తరుపున ఆహారం, తాగు నీరు అందజేశామని పేర్కొన్నారు. బాపట్ల పురపాలక సంఘంకు మరొక మంచినీటి ఎస్ఎస్ ట్యాంక్ కొరకు జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారన్నారు. అదేవిధంగా పట్టణంలో దోమల నివారణకు 10 ఫాగింగ్ మిషన్స్ కోనుగోలు చేసిన పట్టణంలో ఫాగింగ్ చేయిస్తున్నామన్నారు. బాపట్ల మార్కెట్ యార్డు ఎదురు ఉన్న పురపాలక సంఘ స్థలంలో సుందరమైన పార్కును ఏర్పాటు చేస్తామన్నారు. బాపట్ల పురపాలక సంఘ పరిధిలో ఉన్న మిగిలిన పార్కులను త్వరలోనే అందుబాటులోకి త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. బాపట్ల ఉప్పరపాలెం రైల్వే గేటు వద్ద రైల్వే అండర్ పాస్ కొరకు జిల్లా కలెక్టర్‌కి అనుమతి నిమిత్తం ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. పట్టణంలో ఇండివిద్యువల్ హౌస్ హోల్డ్ టాయిలెట్స్, పబ్లిక్ టాయిలెట్స్, ఆస్పిరేషనల్ టాయిలెట్స్ దివ్యాంగుల నిర్మాణం కొరకు కలెక్టర్‌కి నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. కూరగాయల మార్కెట్ పక్కన ఉన్న రైతు బజార్‌ను త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. బాపట్లలో ప్రధాన వీధులలో తిరుగుతున్న ఆవులను శ్రీశైలం గోశాలకు నేటి సాయంత్రం తరలిస్తామ్మన్నారు. బాపట్ల విజయలక్ష్మి పురం,ఏజీ కాలేజీ రోడ్డు ఏరియాలో ఉన్న కోతులను పట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పరిశుభ్రమైన బాపట్లగా చేసి అత్యంత సుందర పట్టణంగా చేసేందుకు పట్టణ ప్రజలు సహకరించాలన్నారు. ప్రజలు సలహాలు సూచనలు ఇస్తే తప్పక పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు.

జిల్లా పోలీస్ పెరేడ్ మైదానాన్ని పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని పోలీస్ పెరేడ్ మైదానాన్ని మంగళవారం జిల్లా ఎస్పీ దామోదర్ పరిశీలించి, పెరేడ్ మైదానం నిర్వహణ, మౌలిక సదుపాయాల ఏర్పాటు తదితర అంశాలపై పోలీస్ అధికారులకు పలు సూచనలు తెలియజేసారు. పెరేడ్ లు, డ్రిల్స్, వేడుకలు, ఆటలు, పోలీస్ స్పోర్ట్స్ మీట్, పోలీస్ సెలక్షన్ ఈవెంట్స్ కు ఉపయోగపడేలా బహుముఖ ప్రయోజనకారిగా మైదానాన్ని అన్ని హంగులతో మౌలిక సదుపాయాలు ఉండేలా చక్కగా తీర్చిదిద్దాలని, గ్రౌండ్స్ మెన్ ద్వారా వాటరింగ్, గడ్డి తొలగించుట, గుంతలు లేకుండా నిత్యం పరిశుభ్రంగా, పచ్చదనంగా ఉంచేలా చూడాలని ఆదేశించారు. రిజర్వు సిబ్బందిలో క్రమశిక్షణ, సమన్వయం కోసం తరచూ పెరేడ్, గేమ్స్ నిర్వహించాలని, తద్వారా సిబ్బంది శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని, విధుల్లో మరింత ఉత్సాహంగా పనిచేసేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. జిల్లా సాయుధ దళాల పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని ఎస్పీ తెలియజేశారు.అనంతరం ఎస్పీ పాత పోలీస్ గెస్ట్ హౌస్ ను పరిశీలించి దానికి అవసరమైన మరమత్తులు, నవీనకరణ చర్యలపై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసారు.ఎస్పీ వెంట ఎఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణా రెడ్డి, సీతారామరెడ్డి మరియు సిబ్బంది ఉన్నారు.

దామచర్ల సత్యకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-టంగుటూరు: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వ కార్యదర్శి దామచర్ల సత్యను ఆంధ్ర ప్రదేశ్ కోర్టులు మరియు హార్బర్ల నిర్వహణ కమిటీ చైర్మన్గా ప్రభుత్వం ప్రకటించింది. ఈ సందర్భంగా మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయనకు శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు మాజీ సర్పంచ్ బెల్లం జయంతి బాబు టంగుటూరు మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ కామని విజయకుమార్ బెజవాడ వెంకటేశ్వర్లు మక్కిన కోటేశ్వరావు పాల్గొన్నారు.

బీజేపీ కుట్రలను అర్థం చేసుకోవాలి

విశాలాంధ్ర-బేస్తవారిపేట : బీజేపీ కుట్రలను దళితులు అర్థం చేసుకోవాలని మాల మహానాడు జాతీయ మహిళా అధ్యక్షురాలు డాక్టర్ మంచా. నాగ మల్లేశ్వరి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం స్థానిక మాల మహానాడు కార్యాలయంలో జరిగిన కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను ఎటువంటి పరిస్థితుల్లోనైనా అడ్డుకుంటామన్నారు. సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగానికి లోబడి ఉండాలని కోరారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కులను కాపాడుకునేందుకు కలిసికట్టుగా ముందుకు నడవాల్సిన అవసరం ఉందన్నారు. అన్నదమ్ముల మధ్యన చిచ్చుపెట్టి రిజర్వేషన్లను రద్దు చేసే కుట్రలో భాగంగానే వర్గీకరణ, క్రిమీలేయర్ తీర్పులు వెలువడ్డాయని తెలిపారు. బీజేపీ కుట్రలను దళితులు అర్థం చేసుకోవాలని ఉద్ఘాటించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పున: పరిశీలించాలని కోరారు.

'గుండ్లకమ్మ' గేటు కొట్టుకుపోయినా పట్టించుకోలేదు

- దుర్మార్గంగా గతంలో వైసీపీ ప్రభుత్వ తీరు
- సాగునీటి ప్రాజెక్టులపై ఎన్డీయే ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ
- పూర్తిగా పొగాకు పంట కొనుగోలు చేస్తాం
- మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడి

విశాలాంధ్ర - ఒంగోలు : సాగునీటి ప్రాజెక్టులను రాష్ట్రంలో గత ప్రభుత్వ పాలకులు నిర్లక్ష్యం చేశారని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆవేదనం వ్యక్తం చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం వెల్లంపల్లి పొగాకు బోర్డుకు చేరుకున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ పొగాకు కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. పూర్తి స్థాయిలో రైతుల పంట కొనుగోలుకు అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో గుండ్లకమ్మ ప్రాజెక్టు గేటు రిపేరు పనులను స్థానిక రైతు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై మాట్లాడిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత సాగు నీటి ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రాజెక్టుల వారీగా నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా జిల్లాలోని గుండ్లకమ్మ గేటు కొట్టుకుపోయినా నాటి వైసీపీ పాలకులు చోద్యం చూస్తూండిపోయారని మండిపడ్డారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గుండ్లకమ్మ ప్రాజెక్టుకు రూ. 8 కోట్ల నిధులు కేటాయించినట్లు స్పష్టం చేశారు. ఈ మొత్తంతో ప్రస్తుతం ప్రాజెక్టు గేట్లు మరమ్మత్తులు చేపడుతున్నాం మంత్రి గొట్టిపాటి రవికుమార్ వివరించారు. వైసీపీ నాయకులు గడిచిన మూడేళ్ల నుంచి గుండ్లకమ్మలో చుక్క నీరు కూడా నిలబెట్ట లేకపోయారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత 1.75 టీఎంసీలు నీళ్లు నిలబెట్టగలిగాం అని వెల్లడించారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు కింద ఉన్న కాల్వల పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ పనులపై గొట్టిపాటి రవి కుమార్, సంబంధిత శాఖ మంత్రి రామానాయుడుతో ఫోన్ లో మాట్లాడారు. ప్రాజెక్టు పనులను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి రామానాయుడు త్వరలోనే గుండ్లకమ్మ ప్రాజెక్ట్ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పొగాకు బ్లేడ్లను పరిశీలించారు. లో గ్రేడ్ పొగాకును కూడా వెనక్కి పంపకుండా మొత్తం కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశించారు. సాధ్యమైనంత వరకు పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి సూచించారు.

మంత్రి గొట్టిపాటి రవికి సత్కారం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలం పరిధిలోని కోవిలం పాడు పంచాయతీ మిట్టపాలెం గ్రామంలో నారాయణ స్వామి దేవస్థానానికి వచ్చిన కనిగిరిలో పలు అభివృద్ధి కార్య క్రమాల ప్రారంభోత్సవానికి హాజరైన విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌ని శాలువతో ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్ బాషా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోవిలంపాడు పంచాయతీ టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌తో హాజరైన కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, దొనపాటి మోహన్‌రెడ్డి, దేవస్థాన చైర్మన్ కొమ్మినేని ఆదినారాయణ, పాలపర్తి నారాయణరావు, రావుల సూరి, చందలూరి బాల కాశయ్య, కాలువ నరసయ్య పాల్గొన్నారు.

నేడు 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-కురిచేడు : నూతన రాష్ట్ర ప్రభుత్వము వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ప్రతి మంగళ, బుధవారాలలో రోజుకు రెండు గ్రామాలలో ఉదయం ఎనిమిది గంటల 30 నిమిషాల నుండి సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాల వరకు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించ బడుతుంది వారంలో నాలుగు గ్రామాల ఈ విధంగా నెలకి 8 రోజులు చొప్పున డిసెంబర్ మాసం 31వ తేదీ వరకు నిర్వహించబడుతుందని మండల వ్యవసాయ అధికారి మధుబాబు సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. నేడు మండలంలో ముట్ల గంగవరం, పడమట వీరాయపాలెం గ్రామాలలో జరుగుతుందని తెలియజేశారు.

జనసేనలోకి తాళ్లూరు వైసీపీ జడ్పీటీసీ మారం

26న మాజీ మంత్రి బాలినేనితో కలిసి జనసేనలో చేరిక

విశాలాంధ్ర -తాళ్లూరు : తాళ్లూరు వైసీపీ కీలక నేత ,జడ్పీటీసీ మారం వెంకట రెడ్డి జనసేనపార్టీలోకి చేరేందుకు రంగంసిద్ధం చేసుకున్నారు. మాజీ మం త్రి బాలినేనితో పాటు ఈనెల 26 వతేదీ రాష్ట్ర జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన తీర్థం పుచ్చు కోనున్నారు. జడ్పీటీసీ మారం వెంకటరెడ్డి కుటుంబం కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మగా వున్నారు. మారం వెంకట రెడ్డి తండ్రి మారం వెంకట సుబ్బారెడ్డి కాంగ్రెస్ రాష్ట్ర కిసాన్ సెల్ డైరెక్టర్ గా, సర్పంచ్ గా పలు కీలక పదవులు నిర్వహించాడు. జడ్పీటీసీ మారం వెం కటరెడ్డి చిన్న వయస్సు నుండి మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరు గా వుండి కాంగ్రెస్ లో కీలకంగావ్యవహరించారు.వైసీపీ ఆవిర్భావం నుండి పార్టీలో వుండి మండల పార్టీ అధ్యక్షుడుగా రెండు పర్యాయాలు ఉండి క్షేత్రస్థాయిలో పార్టీ అభ్యున్నతికి కృషి చేశారు. 2014, 2022 ఎన్నికల్లో వరుసగా రెండు పర్యాయాలు వైసీపీ తరుపున తాళ్లూరు జడ్పిటిసిగా ఎన్నికయ్యారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేనలో చేరుతుండటంతో జడ్పీటీసీ మారం కూడా జనసేన తీర్థం పుచ్చుకునేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిసింది. బాలినేని కబురు పంపటంతో రెండు పర్యాయాలు బాలినేని కలిసి తన నిర్ణయాన్ని వెల్లడించినట్లు తెలిసింది. జడ్పీటీ సీమారం వెంకటరెడ్డితో పాటు బెల్లంకొండవారిపాలెం వైసీపీ సర్పంచిపోశం సుమ లత శ్రీకాంత్ రెడ్డి జడ్పీటీసీ అనుచరులు జనసేన తీర్థం పుచ్చుకోన్నారు. మారం చేరికతో క్షేత్రస్థాయిలో జనసేన పార్టీ బలోపేతం అవుతుందని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

వైద్యరంగానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-కనిగిరి : వైద్యరంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి.ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. ఈ విషయంలో దాతలు కూడా ముందుకు వచ్చి ప్రభుత్వానికి తోడుగా నిలవడం హర్షణీయమని ఆమె అన్నారు. మంగళవారం కనిగిరిలో పర్యటించిన కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తో కలిసి పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. శాసనసభ్యులు తన సొంత నిధులతో ఈ ఆసుపత్రిలో చిన్న పిల్లల వార్డును అభివృద్ధి చేస్తున్న తీరును ఆమె పరిశీలించారు. నవజాత శిశువులకు అవసరమైన అత్యవసర వైద్య సేవలు అందించేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేస్తున్న యంత్రాలను ఆమె తిలకించారు. ఇందుకోసం ఇప్పటివరకు 11 లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు ఆయన ఈ సందర్భంగా కలెక్టరుకు వివరించారు. స్వతహాగా డాక్టరు అయిన ఉగ్ర నరసింహారెడ్డి తల్లీ బిడ్డల ఆరోగ్య సురక్ష విధానాన్ని అమలులోకి తెచ్చి అప్పుడే ప్రసవించిన తల్లి, నవజాత శిశువుల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ విధానంలో రాష్ట్రంలోనే ఉత్తమ సామాజిక ఆరోగ్య కేంద్రంగా కనిగిరి సి.హెచ్.సీ. ని నిలిపేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కాగా, ఆసుపత్రి అభివృద్ధి కోసం తనవంతుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డా వెంకట సుబ్బారెడ్డి ఈ సందర్భంగా రెండు లక్షల రూపాయల చెక్కును కలెక్టరుకు అందించారు. తన బిడ్డకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా సహజ సిద్ధమైన పౌచ్ (సంచి)లో దాచి ప్రాణాలు కాపాడే జీవి... కంగారూ. ఇదే విధానాన్ని అమలు చేయడం ద్వారా నెలలు నిండకుండా పుట్టిన శిశువులకు, బరువు తక్కువగా పుట్టిన శిశువులకు ఎలాంటి ప్రాణాపాయం కలగకుండా చూడాలన్న ఆలోచనతోనే ' కంగారూ ' మోడల్ ను అమలు చేస్తున్నట్లు శాసనసభ్యులు తెలిపారు.

'ఎన్ఎస్ఎస్'తో నాయకత్వ లక్షణాలు

ఏ.కే.యూ.ఉప కులపతి ప్రొఫెసర్ మూర్తి

విశాలాంధ్ర-ఒంగోలు : జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) ద్వారా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం వల్ల వాటి ద్వారా విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు అలవడుతాయని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి అన్నారు. మంగళవారం స్థానిక ఏ.కే.యూ.సెమినార్ హాల్లో జరిగిన ఎన్.ఎస్.ఎస్. ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశానికి ఏ.కే.యూ. ఎన్.ఎస్.ఎస్.సమన్వయ కర్త డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ కొన్ని దేశాలలో యుద్ధ సమయంలో అవసరమైతే సైనికులకు సహాయకారులుగా పని చేసేందుకు ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లను కూడా వినియోగించు కోవడం జరుగుతుందని పేర్కొన్నారు. నూతనంగా ఏర్పడిన ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిధిలో ప్రస్తుతం 58 ఎన్.ఎస్.ఎస్. యూనిట్లు ఉన్నాయని, వీటి ద్వారా సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 24వ తేదీని జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించు కోవడం జరుగుతుందని ఆయన అన్నారు. అతిథిగా పాల్గొన్న ఆంధ్ర కేసరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు మాట్లాడుతూ పూర్వ కాలంలో ప్రజలకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవసరమైన ఉత్పత్తులను గ్రామాలలోనే చేపట్టే వారని అన్నారు. ఎన్.ఎస్.ఎస్.కార్యక్రమాల ద్వారా గ్రామాలలో అభివృద్ధి,పచ్చదనం - పరిశుభ్రత పనులు చేపట్టడం,మొక్కలు పెంపకం వంటి పనులను చేపట్టడం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఆహ్లాద కరమైన వాతావరణం పెంపొందుతుందని అన్నారు. కార్యక్రమ నిర్వాహకులు,ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. కో ఆర్డినేటర్ డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మల మణి, డి.ఓ.ఏ.డాక్టర్ సోమ శేఖర తమ సందేశాలను విద్యార్థులకు తెలియజేశారు. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఎన్. ఎస్.ఎస్. సమన్వయ కర్త డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ వందన సమర్పణతో కార్యక్రమం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. నిర్మలా మణి ఏ.కే.యూ. సిడిసి డీన్ డాక్టర్ జి.సోమ శేఖర, ఇంజనీరింగ్ విభాగం ఇన్ఛార్జి డాక్టర్ ఆర్.శ్రీనివాస్, పిల్లి.వెంకటరావు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండలంలోని సిద్ధనపాలెం గ్రామంలో ఉన్న 33/11కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఈ నెల 25 మరియు 26 తేదీలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆ శాఖ ఏ.ఇ సుధాకర్ తెలిపారు. సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ ఉన్న కారణంగా మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులకు తెలిపారు. ఈ అసౌకర్యాన్ని గమనించి విద్యుత్ వినియోగ దారులు సహకరించ వలసినదిగా వినియో గదారులను ఆయన కోరారు.

మార్చిలోపు నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

ఎంపీడీవో ఆర్.జనార్ధన్

విశాలాంధ్ర-ముండ్లమూరు : గత ప్రభుత్వ హయాంలో ఇంటి నిర్మాణాలకు అనుమతులు పొందిన గృహ నిర్మాణదారులు వచ్చే ఏడాది మార్చి 25 లోపు ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో ఆర్ జనార్ధన్ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మన ఇల్లు మన గౌరవం నిర్వహించారు. ఈ కార్యక్రమం తహసిల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ అధ్యక్షతనజరిగినది. ఆయన మాట్లాడుతూ మండలంలో 176 ఇల్లు పూర్తి చేయలేదని, 2025 మార్చి నాటికి పూర్తి చేసుకుంటే బిల్లులు వస్తాయని అన్నారు, మార్చి తరువాత నిర్మాణాలు పూర్తి చేసుకుంటే బిల్లులు రావని తెలియజేశారు. ఇల్లు కట్టుకునేవారు హౌసింగ్ కార్యాలయం వద్దకు వచ్చి మీకు రావాల్సిన ఇసుము సిమెంటును తీసుకువెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సిహెచ్ హనుమంతరావు, ఏపీవో కే నాగరాజు, ఎం హనుమంతరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు రాఘవ, రూబుల నాయక్, రామాంజి రెడ్డి, దిలీప్ కుమార్, జాన్ బాషా, అన్నపూర్ణ, శ్రావణి, అనూష, తదితరులు పాల్గొన్నారు.

తాతిరెడ్డిపల్లిలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని తాతిరెడ్డిపల్లి మరియు రాజుపాలెం గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి కె.రాజశ్రీ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్ మాట్లాడుతూ అన్నదాతకు అండగా నిలిచి రైతులకు కావలసిన వ్యవసాయ, అనుబంధ శాఖల విషయాలు తెలియజేస్తూ రైతుల సమస్యలను అధిగమిస్తూ వ్యవసాయాన్ని లాభ సాటిగా మార్చేందుకు, అధిక దిగుబడి సాధించే దిశగా రైతులకు సహకారం అందించేందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం "పొలం పిలుస్తోంది" కార్యక్రమం ప్రారంభించడం జరిగింది అని తెలిపారు. మండల వ్యవసా యాధికారి మాట్లాడుతూ "పొలం పిలుస్తోంది" కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళ మరియు బుధవారాల్లో రోజుకు రెండు గ్రామాలు చొప్పున వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, శాస్త్రవేత్తలు, ప్రజా ప్రతినిధులు గ్రామాలను సందర్శించి పొలం బాట పంటల సాగుపై చర్చలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ శాఖా సాంకేతిక సహాయకులు పాండురంగారెడ్డి పాల్గొన్నారు.

దోర్నాల ప్రభుత్వ వైద్యశాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్ద దోర్నాల ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మిక తనిఖీ చేసి ప్రభుత్వ ఆసుపత్రికి పరిశీలించిన మార్కాపురం సబ్ కలెక్టర్ బి సహదీట్ వెంకట త్రివినాగ్ మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రి,పరిసరాలను, మరియు, వైద్యశాల రూములను పరిశీలించారు. వైద్యశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే ఎప్పటికప్పుడు ఆసుపత్రి ప్రాంగణాన్ని క్లీన్ చేసి ఎప్పటికప్పుడు బ్లీచింగ్ వేయాలని తెలియజేశారు. వాటర్ ట్యాంకులు పరిశీలించారు,, ఆసుపత్రి సిబ్బంది నీళ్లకు ఇబ్బందిగా ఉందని చెప్పడంతో, బోరను రిపేరు చేయించుకోవాలని,ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆసుపత్రి రూమ్లోని పరిశీలించారు, అలాగే ఎస్ఎన్సి కేంద్రాన్ని కూడా పరిశీలించారు. అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సూపరింటెంట్ నాగ మహేశ్వరి, పెద్ద దోర్నాల ఎంపీడీవో నాసర్ రెడ్డి, ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు గ్రామపంచాయతీ కార్యాలయం నందు వ్యవసాయ శాఖ దాని అనుబంధ శాఖలతో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టంగుటూరు మాజీ సర్పంచ్ బెల్లం జయంతి బాబు మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ బెజవాడ వెంకటేశ్వర్లు టంగుటూరు సర్పంచ్ మద్దిరాల మమత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రైతులను ఉద్దేశించి టంగుటూరు మండల వ్యవసాయ అధికారి జి స్వర్ణలత మాట్లాడుతూ శనగలు విత్తన శుద్ధిపై అవగాహన కల్పిస్తూ దాని ఆవశ్యకతను రైతులకు తెలియజేశారు. ఎంపీడీవో రత్నజ్యోతి రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందటానికి కావలసిన సాంకేతిక అంశాలు తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. మాజీ సర్పంచ్ జయంత్ బాబు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు మరియు క్షేత్ర సహాయ సిబ్బంది వారి శాఖల ద్వారా అమలవుతున్న వివిధ పథకాలను రైతు సంక్షేమ కార్యక్రమాలు మరియు రైతులకు తెలియజేయాలని కోరారు.

పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-తర్లుపాడు : పరిసరాల పరిశుభ్రత పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను మండలంలోని కలుజువ్వలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ సెక్రెటరీ కాలంగి శ్రీనివా సులఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా స్థానిక పాఠశాల ప్రధానో పాధ్యాయుడు చిలకపాటి సత్యనారాయణ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూగ్రామాన్నిపరిశుభ్రంగా ఉంచడం వల్ల ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ముఖ్యంగా హోటల్ల యజమానులు పరిశుభ్రతను పాటించాలని హితవు పలికారు. పరిశుభ్రత పై లాభనష్టాలగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యూత్ మండల కోఆర్డినేటర్ పిన్ని బోయిన వెంకట కాశయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధికి శ్రీసాధన సంస్థలు రూ.లక్ష వితరణ

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : ఇటీవల విజయవాడలో సంభవించిన వరదల నష్ట నివారణకై ప్రభుత్వం చేపడుతున్న సహాయక చర్యలకు ఊతంగా మార్కాపురం పట్టణానికి చెందిన శ్రీసాధన విద్యాసంస్థలు ఒక లక్ష రూపాయలు వితరణను శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి సమర్పించారు. డైరెక్టర్లు, సిబ్బంది ఒక రోజు వేతనం కేటాయించగా ఔత్సాహికులైన విద్యార్థులు చేసిన సాయంతో కలిపి లక్ష రూపాయలను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి మంగళవారం ఉదయం శాసనసభ్యుల కార్యాలయంలో అందజేసారు. కార్యక్రమంలో శ్రీసాధన విద్యాసంస్థల డైరెక్టర్ జీవిఎల్ రమేష్‌బాబు, డిగ్రీ కళ్ళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తుపాకుల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రమాదాల నివారణకు తాళ్లూరు పోలీసులు మంగళవారం చర్యలు చేపట్టారు. తాళ్లూరు- ముండ్లమూరు రోడ్‌లో ఎస్సై మల్లిఖార్జున రావు ఆధ్వర్యంలో రోడ్డు మార్జిన్లను మూసివేసిన జపాన్ తుమ్మచెట్లను తొలగించారు. వర్షాల సమయంలో వాహన దారులు తగిన జాగ్రత్తలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు.

ముళ్ల చెట్లు తొలగింపు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని దర్శి అద్దంకి ప్రధాన రహదారిలో వేంపాడు పోలవరం గ్రామాల మధ్య ప్రధాన మలుపుల వద్ద రోడ్డుకి ఇరువైపుల అడ్డంగా ముళ్ళ చెట్లను ముండ్లమూరు ఎస్సై వై నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ప్రొక్లైన్ సహాయంతో తొలగింపు నకు శ్రీకారం చుట్టారు. ఆ మార్గంలో నిత్యం వాహనాలు రద్దీగా ఉండటంతో మలుపుల వద్ద వాహనదారు లకు ఇబ్బందికరంగామారింది. ప్రధానంగా వేద ఫార్మసీ కాలేజీ, బాబు మియా డైరీ మధ్యగల ప్రధాన మలుపులు ఉండడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రోడ్డుపైకి ఇరువైపుల ముళ్ళ చెట్లు ఏపుగా పెరిగి రోడ్డుపైకి రావడంతో ఆ మార్గంలో ద్విచక్ర వాహనదారులకు ప్రాణ సంకటంగా మారింది. సమాచారం తెలుసుకున్న ముండ్లమూరు ఎస్సై వై నాగరాజు స్పందించి ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. ఆర్ అండ్ బి రోడ్డుకు మరమ్మ తులు చేపట్టాల్సిన ఆ శాఖ అధికారులు పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తుండడంతో ఎస్సై మరమ్మతు చర్యలకు సిబ్బందిని దగ్గరుండి చేపిస్తుండడంతో వాహనదారులు, ఎస్సై ు అభినందనలు తెలుపుతున్నారు.

చంద్రబాబు సూచన - 'గోరంట్ల' సాకారం

విశాలాంధ్ర-ఒంగోలు : అధైర్య పడొద్దు మీ ఇద్దరి బిడ్డల భవిష్యత్తుకు ప్రభుత్వం అండగా ఉంటుంది, శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్ మీ ఇద్దరి బిడ్డల చదువుల బాధ్యతను తీసుకుంటాడంటూ ప్రకాశం జిల్లా మద్దిరాలపాడు గ్రామంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో నిండు సభలో నిరుపేద తల్లిదండ్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. మాట ఇచ్చినదే తడవుగా నిరుపేద తల్లిదండ్రులు ఖాజావలి, బీబీ సారల ఇద్దరు పిల్లలలో ఒకరైన పఠాన్ రజియాను శ్రీ హర్షిణి జూనియర్ కళాశాలలో సోమవారం ఇంటర్మీడియట్ చేర్పించడం జరిగింది. ఇంటర్మీడియట్ రెండేళ్లు హాస్టల్‌తో కూడిన విద్యను పూర్తి ఉచితంగా అందిస్తున్నట్లు వారి తల్లిదండ్రులు తెలిపారు. మరొక బాబును మార్టూరులోని శ్రీ హర్షిణి స్కూల్లో పదో తరగతికి చేర్పించబోతున్నామని బాబుకు కూడా పూర్తి ఉచితంగా విద్యను అందిస్తున్నందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా సీఎంకు, గోరంట్ల రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్ఐగా సంపత్ కుమార్ బాధ్యతలు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : పుల్లలచెరువు నూతన ఎస్సైగా యల్ సంపత్ కుమార్ సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌కు సాధారణ బదిలీల్లో భాగంగా వచ్చిన ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఘనంగా వారికి స్వాగతం పలికారు. వారు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తూ అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా సరే చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.

అక్రమంగా ఇసుక తవ్వితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : చిలకలేరు నదీ పరివాహక ప్రాంతాలలో అనుమతులు లేకుండా అక్రమ ఇసుక తవ్వకాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ ఎల్ లక్ష్మి నారాయణ అన్నారు. మండలంలోని పోలవరం గ్రామం సమీపంలో ఉన్న చిలకలేరు నది ప్రాంతాన్ని ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టా భూములలో అనుమతులు లేకుండా ఇసుక తరలించడం చట్టరీత్యా నేరమన్నారు. ఎవరికైనా ఇసుక అవసరమైతే మీ గ్రామాల్లో ఉన్న సచివాలయంలో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వ నిబంధనల మేరకు ఇసుక సరఫరా చేయడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని అక్రమార్కులు అనాధికారకంగా ఇసుక నిల్వ లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ కె వి ప్రసాద్, వీఆర్వో జాన్ లిపి, హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

తెగుళ్లపై అప్రమత్తంగా ఉండాలి

దర్శి వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్

విశాలాంధ్ర-ముండ్లమూరు : వరిలో ఆకు ముడత, నాము తెగుళ్లు ఆశించే అవకాశం ఉందని వాటి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు కే బాలాజీ నాయక్ అన్నారు. మండలంలోని పులిపాడు, పెద ఉల్లగల్లు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ అధ్యక్షతన జరిగినది. ఆయన మాట్లాడుతూ వరి పొలాన్ని క్షేత్ర సందర్శన చేశారు. వాతావరణంలో మార్పుల వలన అక్కడక్కడ ఆకు ముడత, నాము ఆశించినట్లయితే ఒక ఎకరాకు 500 మిల్లీమీటర్ల క్లోరిపైరి పాస్ లేదా ప్రొఫినోపాస్ 400 మిల్లీమీటర్ల మందును పిచికారి చేసుకోవాలన్నారు. అదేవిధంగా కాండంతొలుచు పురుగు పిలక దశలో ఆశిస్తుందని, దాని నివారణకు కోరాజిన్ 60 ఎం.ఎల్ మందులు ఎకరాకు పిచికారి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి రవి వెంకన్న బాబు, బిందు సేద్యం ఏరియా అధికారిని అనపర్తి అమృత వర్షిని, పశు వైద్యాధికారి కోటిలింగం, గ్రామ వ్యవసాయ సహాయకులు క్రాంతి రత్న, ఆంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

ఎస్ఐని సన్మానించిన ఎంపీటీసీ

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని నల్లగుంట్ల ఎంపిటిసి చెన్నారెడ్డి వెంకటేశ్వరరెడ్డి కొమరోలు నూతన ఎస్ఐ వెంకటేశ్వర నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపి శాలువా పూలమాలతో సన్మానించారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

విశాలాంధ్ర-పుల్లలచెరువు : యర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యమని యర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. మంగళవారం పుల్లలచెరువు మండలంలోని ఐటివరం గ్రామంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కూటమి ప్రభుత్వంలో చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామ సభను ఉద్దేశించి ప్రశంగించారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో రోడ్లకు నరేగా నిధుల ద్వారా 15 కోట్లతో రోడ్లను వేయబోతున్నామని, పట్టణంలోని ఎస్సీ బాలుర హాస్టల్ కు 3 కోట్ల నిధులు ప్రతిపాదనలు వచ్చాయని, అలాగే దోర్నాల డిగ్రీ కళాశాల, యర్రగొండపాలెం డిగ్రీ కళాశాల అభివృద్ధి, నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతిపాదనలు పంపామని త్వరలోనే పలు పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వం ద్వారా ఈ 100రోజులలో ప్రజలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఉద్యోగి ప్రజలకు వివరించాలని కోరారు. పుల్లలచెరువు మండలానికి మూడు కోట్ల రూపాయలు రోడ్లకు మంజూరైనట్లు తెలిపారు. వైఎస్ఆర్ ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోలేదన్నారు. లో వోల్టేజ్‌తో ఇబ్బంది పడుతున్న ఐటివరం రైతులకు పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎల్డీఓ సాయికుమార్, ఎంఈఓలు సామ్యూల్ జాన్, ఇందిరా, వ్యవసాయ అధికారి పద్మావతి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పయ్యావుల ప్రసాదు, రాష్ట్ర నాయకులు కాకర్ల కోటయ్య, మండల పార్టీ అధ్యక్షులు సెనగ నారాయణరెడ్డి, బివి సుబ్బారెడ్డి, పొట్ల గోవిందు, ఉప్పల హనుమంతరావు, జనసేన పార్టీ అధ్యక్షులు కొరారి అచ్చయ్య, జి, భాస్కరరావు, ఎస్సై సంపత్ కుమార్, అన్ని శాఖల అధికారులు, ఎన్డీయే కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీలు పాల్గొన్నారు.

ప్రమాదభరితంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని కంకణపాడు పంచాయతీ నందు అగ్రహారం గ్రామంలో సింగిల్ ఫేస్ ట్రాన్సారం ఉన్నది. వీధిలోకి నీరు వచ్చి చేరడంతో పక్కనే ఉన్న ట్రాన్సార్మర్‌తో పాదచారులకు, వాహనదారులకు ఇక్కట్లు తప్పడం లేదు. అందులో ఈ ట్రాన్సారం రోడ్డు పక్క ఉండటంతో షాక్ వస్తుందని గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నామని గతంలో విద్యుత్ అధికారులకు తెలియపరిచిన పట్టించుకోవడంలేదని సోమవారం రాత్రి కురిసిన వర్షానికి ట్రాన్సారం పక్కనే నీరు నిలబడటంతో విద్యుత్ షాక్ తగులుతుందని వెంటనే ఇక్కడ నుండి ట్రాన్సారం మార్చాలని గ్రామస్తులు కళ్ళు రోసిరెడ్డి, మల్లీ పోయిన పేర్రాజు, పోతిరెడ్డి పెద్ద శంకర్, కామిరెడ్డి కోటిరెడ్డి, తదితరులు మంగళవారం అధికారులను వేడుకుంటున్నారు.

ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన రజ్జబ్ బాషా

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సీఎస్‌పురం మండలం నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన ఆర్.సుమన్‌ని ప్రకాశం జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్ బాషా, కోవిలంపాడు పంచాయతీ టీడీపీ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, పాలపర్తి నారాయణ రావు, షేక్ ఖలీల్‌లు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

విశాలాంధ్ర-బేస్తవారిపేట : గర్భవతులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని, అన్ని పోషకాలు కలిగిన ఆహారం తీసుకున్నట్లయితే పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్ వైజర్ వి. గాలెమ్మ అన్నారు. పౌష్టికాహార మాసోత్సవాల సందర్భంగా మండలంలోని బసినేపల్లి ఎస్సీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు, తృణ ధాన్యాలు, తీసుకుంటే రక్తహీనతను అరికట్టవచ్చని తెలిపారు. పౌష్టికాహారం సరిగా తీసుకోకపోతే తక్కువ బరువు పిల్లలు పుడతారన్నారు. అనంతరం ర్యాలీ, హ్యాండ్ వాష్ కార్యక్రమాలు నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్తలు సిహెచ్ విజయలక్ష్మి, సిహెచ్ మేరీ, ఎం. రూతమ్మ, డి. కాశింబీ, ఐ.కవిత, ఆయా జి. స్వర్ణలత, గర్భవతులు, బాలింతలు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

గొర్రెల మేతకు ఉసుర్లబండ దారి వదలండి

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక రెవెన్యూ అధికారులు దారిని సర్వే చేసి ప్రభుత్వ రికార్డుల్లో నమోదు చేయాలని ఏపీ గొర్రెల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు డిమాండ్ చేశారు. కురిచేడు రెవిన్యూ గ్రామ సర్వేనెంబర్ 77/1 2 3 4 5 నెంబర్లలో సుమారు 20 ఎకరాల భూమిని బినామీని పేర్లతో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుడు మేరువ పెద్దిరెడ్డి సుమారు 20 సంవత్సరము నుండి అనుభవిస్తున్నాడని ఆ భూమిలో పూర్వము నుండి ఉసుర్లబండ దండుబాట దారి ఉండేదని ఈ దారి నుండి గొర్రెల కాపరులు పశువులు మేతకు తోలుకొని పోయి వస్తూ ఉండేవారు. ఈ పశువుల దారి సైతం ఆక్రమించి గొర్రెల మేతకు రానివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న నేపథ్యంలో గత సంవత్సరంలో గొర్రెల మేకల పంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో 5000 గొర్రెలతో ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి చేయడం జరిగిందని ఉన్న ఎమ్మార్వో సుమారు 20 అడుగుల వెడల్పుతో ప్రొక్లైన్తో రోడ్డు వేయించడం జరిగింది. ఈ దారి ద్వారా గొర్రెల మేకల పెంపకం దారులు రాకపోకలు సాగిస్తూ ఉన్నారు. ఈ నేపథ్యంలో నెలరోజుల క్రితం రెవెన్యూ వారు ఏర్పాటు చేసిన పశువుల దారిని చెడగొట్టి దున్ని భూమిలో కలుపుకోవడం జరిగింది. ఈ విషయంపై స్థానిక గొర్రెల కాపరులు మండల తహసీల్దార్ రజిని కుమారిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ దారి విషయమై పలుమార్లు గొర్రెల కాపలదారులకు ఇబ్బంది పెట్టడం దౌర్జన్యం చేయటం పదేపదే జరుగుతున్నది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అతనిపై కేసు నమోదు నమోదు చేయించి ఈ దారిని సర్వే చేసి కార్యాలయము రికార్డులు నమోదు చేయాలని పై మొత్తం భూమిని సర్వే చేసి అర్హులైన పేదలకు పంచాలని ఏపీ గొర్రెల పెంపకం దారుల సంఘం తరఫున డిమాండ్ చేస్తు నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గొర్రెల కాపరులు ముప్ప శ్రీనివాసరావు తెల్ల మేకల ఆంజనేయులు బోరు గొర్ల బాలయ్య బువ్వ పిచ్చయ్య బోరి గొర్ల గాలి పెద్ద వెంకటయ్య ముప్ప వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

గృహాలు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం అందజేయాలి

విశాలాంధ్ర-రేపల్లె : రేపల్లె - అరవపల్లి రహదారి మార్గంలో రోడ్డుకి ఇరువైపులా మూడు, నాలుగు, ఐదు, వార్డులకు సంబంధించిన గృహాలు, షాపులు, బిల్డింగులు, కోల్పోయిన బాధితులకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి సత్య ప్రసాద్‌కు బాధితులందరూ స్వయంగా కలిసి వినతి పత్రం అందజేశారు. రోడ్డు మార్జిన్ విస్తరణ జరిగి రెండున్నర సంవత్సరాలు పూర్తయినప్పటికీ కూడా నేటి వరకు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నష్టపరిహారం వేయకపోవడం జరిగిందని వారు మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారు. నష్టపరిహారం చెల్లించమని లబ్ధిదారులు యొక్క బ్యాంక్ అకౌంట్లు తీసుకుని గవర్నమెంట్ వాల్యూ ప్రకారం వారి వారి ఖాతాల్లో నాలుగు రెట్లు నష్టపరిహారం జమ చేయవలసిందిగా కోరుతూ రెవిన్యూమంత్రికి వినతిపత్రం అందజేశారు. ఇదేవిధంగా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయ ణకు, వినతిపత్రం ద్వారా తెలియజేసినట్లు బిజెపి సీనియర్ నాయకులు పినపాల సత్యసాయి బాబు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌కి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, బాపట్ల జిల్లా కలెక్టర్ జే వెంకటమురళీకు రేపల్లె రెవిన్యూ డివిజనల్ అధికారి షారోన్‌కు మండల తాసి ల్దార్‌కు, మున్సిపల్ కమిషన ర్‌కు, మున్సిపల్ చైర్పర్సన్‌కు, వినతిపత్రాలు అందజేసినట్లు సాయి బాబు తెలిపారు. సాయిబాబాతో పాటు గృహాలు, షాపులు, బిల్డింగులు, కోల్పోయిన బాధితులు పట్టణ జనసేన అధ్యక్షులు ఆర్ మహేష్ కు, బిజెపి పట్టణ అధ్యక్షులు అన్నం సాయి వరప్రసాద్ కు, జనసేన పట్టణ ప్రధాన కార్యదర్శి డి గురుబ్రహ్మేశ్వర రావుకు వినతి పత్రాలు అందజేశారు.

తుప్పు పడుతున్న ప్రభుత్వ వాహనాలు

- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అధికారులు

విశాలాంధ్ర - రేపల్లె : గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఇబ్బందులు తీర్చాలన్న లక్ష్యంతో లక్షల వ్యయంతో ప్రభుత్వం కొనుగోలు చేసిన వాహనాలు నిరుప యోగంగా మారాయి.వేలాది కిలోమీటర్లు తిరిగి మరమ్మతులకు గురికాగా పట్టించుకునేవారు లేక కార్యాలయ ప్రాంగణాల్లో అలంకారప్రాయంగా వాహనాలు ఉన్నాయి.గతంలో తహసీల్దార్, ఎంపీ డీవో, పంచాయతీ రాజ్ తదితర శాఖల డివిజనల్ అధికారుల వాహనాలు నడిపేందుకు ప్రత్యేకంగా డ్రైవర్లు ఉండేవారు.కాలక్రమేనా డ్రైవర్ల నియా మకం లేకపోవడంతో పాటు పాత వాహనాలను వాడేందుకు అధికారులు సైతం ఆసక్తి చూపడం లేదు దీంతో విలువైన వాహనాలు నిరాధారణకు గురై తుప్పుపట్టాయి.లక్షల రూ.లు వెచ్చించి కొన్న వాహనాలు నిరుపయోగంగా మారిన ఉన్నతాధి కారులు పట్టించుకోవడం లేదు. పంచా యతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ ఆఫీస్, ప్రాంగణంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో, మండల తహసీల్దార్ కార్యా లయ ప్రాంగణం గెస్ట్ హౌస్ ఆవరణలో, ఈ వాహ నాలు చాలాకాలంగా నిరుప యోగంగా ఉండి తుప్పు పట్టి పోతున్నాయి. కొత్త ప్రభుత్వ పాలన లోనైనా సంబంధిత అధికారులు పాత వాహనాలను వేలం వేస్తే ప్రభుత్వానికి కొంతైనా ఆదాయం జమ అయ్యే అవకాశం ఉందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు స్పందించాలి మరి.

పొలం పిలుస్తోంది రైతులకు ప్రయోజనం

విశాలాంధ్ర-కొరిశపాడు : మండలం మేదరమెట్ల గ్రామం లోని మార్కెట్ యార్డ్ ఆవరణలో వ్యవసాయ శాఖ అధికారి పి శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం పొలం పిలుస్తోంది కార్య క్రమం ద్వారా రైతులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనం నాటే దగ్గర నుండి పంట చేతికి వచ్చేవరకు క్షేత్రస్థాయిలో అధికారుల రైతుల సమన్వ యంతో పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి రైతు ప్రభుత్వం నుంచి వచ్చే వివిధ పథకాలను తెలుసుకొని వాటిని అందుకొని వ్యవసా యంలో అధునాతన పద్ధతులను అవలంబించి ఉత్పత్తులను నాణ్యతను మార్కెట్లో లాభసాటిగా ఎదిగేందుకు ప్రతి రైతు క్షేత్ర స్థాయిలో మెలకువలను తెలుసుకోవాలన్నారు. కార్యక్రమ ంలో వ్య వసాయ అధికారి పి శ్రీనివాసరావు రైతులు వ్యవసాయ సహాయకులు పొలం పిలుస్తోంది పోస్టర్లను క్షేత్రస్థాయిలో ఆవిష్కరించారు.

ఆధునిక వ్యవసాయ పద్ధతులతోనే అధిక దిగుబడులు

విశాలాంధ్ర- అద్దంకి : ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారా పంటలలో అధిక దిగుబడులు సాధించవచ్చునని అద్దంకి సహాయ వ్యవసాయ సంచాల కులు ధనరాజు అన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం ధర్మ వరం గ్రామంలో రైతు సేవ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన సభలో వ్యవసాయ అధికారి కొర్రపాటి వెంకట కృష్ణ మాట్లాడుతూ వ్యవసాయశాఖలో సాంకేతికతతో డ్రోన్ టెక్నాలజీ ద్వారా పురుగుమందుల పిచికారి విధానాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తుం దని తెలిపారు. పొలాల్లో చీడపీడలు గుర్తించేందుకు సి ఎల్ ఎస్ యాప్ ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. గ్రామంలో వరి పంటను పరిశీలించారు. పశు సంవర్ధక సహాయ సంచాలకులు మోహనరావు మాట్లాడుతూ రాయితీపై ఎర్ర జొన్నలు అందిస్తున్నట్లు తెలిపారు. మండలంలో పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఉద్యాన అధికారిని దీప్తి మాట్లా డుతూ కూరగాయలు సాగు చేసిన రైతులకు విత్తనాలపై ఎకరాకు 8వేల రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బొమ్మనంపాడు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ అశోక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, ఏఈఓ కోటేశ్వర రావు, గ్రామ వ్యవసాయ సహాయకులు రోజీ తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి ఆటల పోటీల ఎంపిక

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె మండల స్థాయి అండర్ 14-17 బాల బాలికల సెలక్షన్స్ 23న బాలురకు, 24న బాలికలకు మౌంట్ ఫోర్ట్ హైస్కూల్ లో మంగళవారం జరిగాయి.ఈ ఆటల పోటీలలో వివిధ స్కూల్స్ నుండి బాలబాలికలు పాల్గొని తమ ప్రతిభను కనబరచడం జరిగిందని మండల కో-ఆర్డినేటర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు వై.రమేష్ బాబు తెలిపారు.పోటీల్లో వివిధ కేటగిరిల నుండి ప్రతిభ కనబరిచిన బాల బాలికలను మండల స్థాయిలో ఎంపిక చేయడం జరిగిందని ఆయన తెలిపారు.మండల స్థాయిలో ఎంపికైన బాలబాలికలను నియోజవర్గ స్థాయిలో ఈనెల 26వ తేదీన మౌంట్ ఫోర్ట్ హైస్కూల్లో జరిగే ఆటల పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు,ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

సబ్ జైలును సందర్శించిన ప్రధాన న్యాయమూర్తి పార్థసారథి

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె సబ్ జైలును మంగళవారం సాయంత్రం ఉమ్మడి జిల్లాల ప్రధాన న్యాయమూర్తి వై ఎస్ బి జి పార్థసారథి సందర్శిం చారు. జైలు గదులను పరిశీలించారు, సబ్ జైల్లో ఖైదీలకు వసతులు, భోజనం సౌకర్యం గురించి ఏ నేరాలలో ఎంత కాలం నుండి సబ్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నారని ఖైదీల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షణికావేశంలో చేసిన నేరాలకు వివిధ కేసులలో దొంగతనం, హత్యా నేరం క్రింద శిక్ష అనుభవిస్తున్న వారు శిక్షాకాలం పూర్తయిన అనంతరం సత్ప్ర వర్తనతో మెలగాలని, ఒకసారి తప్పుచేసి జైలుకువచ్చి కుటుంబ సభ్యులకు దూరంగా ఉండటం, వారిలో మానసిక వేదనకు గురి కాకుండా శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు మారుతున్న సమాజ పరిస్థితు లకు అనుగుణంగా రిమాండ్ ఖైదీలుగా ఉండకూడదని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. సబ్ జైలు పరిసరాలను పరిశీలిం చారు. ప్రధాన న్యాయమూర్తితో పాటు డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ అథారిటీ గుంటూరు సెక్రెటరీ సీనియర్ సివిల్ జడ్జ్ లీలావతి, రేపల్లె బార్ అసోసియేషన్ ప్యానల్ అడ్వకేట్లు, కే శ్రీవాణి, జి కుమార్ బాబు, సబ్‌జైలు అధికారి వెంకటేశ్వరరావు, కోర్టు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జ్ఞాపకశక్తికి స్పెల్ బి పోటీలు దోహదం

విశాలాంధ్ర- చీరాల : విద్యార్థులలో జ్ఞాపకశక్తి పెరగడానికి స్పెల్ బి పోటీలు దోహదం చేస్తాయని సైన్సు ఉపాధ్యాయుడు వంకా ప్రభా కరరావు అన్నారు. కస్తూరిబా గాంధీ మునిసిపల్ గర్ల్స్ హైస్కూల్లో మంగళవారం 9వ తరగతి విద్యార్థు లకు సైన్స్ సబ్జెక్టులో స్పెల్ బి పోటీలు నిర్వహించారు.ఈ పోటీ లలో ఐనుల్ హుదా, గీతాశ్రీ, నక్షత్ర సాయి, సిరి వర్షిణి, మీరా జాస్మిన్ విజేతలుగా నిలిచారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు వంక ప్రభాకరరావు బహుమతులు అందజేశారు.

విద్యతో పాటు సామాజిక సేవ చేయాలి

- వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ప్రసూనరాణి

విశాలాంధ్ర- బాపట్ల : విద్యే పరమావధిగా కాకుండా సమాజ సేవ కూడా విద్యలో భాగమేనని విద్యార్థులు గ్రహించిన రోజున వారు ఉత్తమ పౌరులుగా కీర్తించబడతారని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూన రాణి అన్నారు. జాతీయ సేవ పథకం (ఎన్.ఎస్.ఎస్.) దినోత్సవం సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థి సేవా గుణాన్ని అలవరచుకోవాలని, సాటి మనిషిని స్వచ్ఛందంగా సేవించటంతోపాటు ప్రకృతి సేవలో కూడా వారు పాలు పంచుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే పర్యావరణాన్ని సేవించినట్లవు తుందని వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు కళాశాల పరిసరా లను శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ కె.శ్రీనివాసులు, డాక్టర్ మండవ శ్రీనివాస రావు, డాక్టర్ ఎం. సంధ్య, డాక్టర్ కె. విజయ్ ప్రకాష్ నిర్వహించారు.

ఉచిత అన్నదానం

విశాలాంధ్ర-వేటపాలెం : మనిషి అన్నదానంతోనే సంతృప్తి వ్యక్తం చేస్తాడని బట్ట మోహన్‌రావు పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మోహన్‌రావు అన్నారు. మండలంలోని జాండ్ర పేటలో ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళ వారం అన్నదాన కార్యక్రమం జరిగింది. బాపట్ల వాస్తవ్యులు ఏక శ్రీనివాస్, వాగ్దేవి దంపతులు 60 మందికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గుత్తి పరంజ్యోతి, రోహిణి కుమార్ వృద్ధులు పాల్గొన్నారు.

జెడ్పీ సీఈఓను కలిసిన నర్రా సుబ్బయ్య

విశాలాంధ్ర - నిజాంపట్నం : ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ (జడ్పీ) సీఈఓగా బాధ్యతలు చేపట్టిన వి.జ్యోతిబసును మంగళవారం నిజాంపట్నం జెడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

విజయవాడ వరద బాధితులకు రిటైర్ ఆర్మీ ఉద్యోగుల విరాళం

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డిని గిద్దలూరులోని మాజీ జవాన్లు మర్యాదపూర్వకంగా కలిసి విజయవాడ వరద బాధితుల సహాయార్థం తమ వంతు సహకారంగా రూ. 70వేల చెక్కు ద్వారా అందచేశారు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ దేశరక్షణ కోసం తమ సేవలను అందించి, పదవీ విరమణ పొందిన అనంతరం కూడా ప్రజలకు ఏ సమస్య వచ్చిన వారంతా ముందుకు రావటం చాలా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అంకన్న, కోట రెడ్డి, వేణుగోపాల్‌రావు, మానం వెంకట, లక్ష్మణ్ బాబు, ప్రసాద్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, పుల్లయ్య, శివారెడ్డి, శేఖర్, పాల్గొన్నారు.

బీఈసీలో ఎన్ఎస్ఎస్ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వ్యవస్థాపక దినోత్సవం కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ప్రోగ్రాం ఆఫీసర్ ప్రొఫెసర్ డి. నిరంజన్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బాపట్ల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు బి.నారాయణ భట్టు పాల్గొన్నారు. విద్యార్థి దశ నుంచే సేవా భావం క్రమశిక్షణ సమాజంపై అవగాహన కల్పించేందుకు నేషనల్ సర్వీస్ స్కీమ్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమానికి ఐఆర్‌సీఎస్ టీమ్ మెంబర్స్, అధ్యాపకులు, రాజేంద్ర, ఎండి ఇస్మాయిల్ ఖాన్, వై.శృతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు నూతన వ్యవసాయ విధానాలను అవలంబించాలి

విశాలాంధ్ర-యద్దనపూడి : రైతులు వ్యవసాయంలో నూతన విధానాలను అవలంబించి అధిక లాభాలు గడించవచ్చు అని వ్యవసాయ శాఖ అధికారి చల్లగుండ్ల ఆదినారాయణ అన్నారు.మండలంలోని గన్నవారం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తక్కువ పెట్టుబడి తో అధిక ఉత్పత్తులను సాధించటం ద్వారా అధిక లాభాలను గడించవచ్చని, ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటి చేయాలని పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తుందని, రైతులకు ప్రభుత్వ నూతన వ్యవసాయ విధానాలను, అందిపుచ్చుకునేందుకు అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లపనేని రంగయ్య చౌదరి, ఎంపీటీసీ గొట్టిపాటి సతీష్, ఏసుబాబు, రైతులు ప్రత్తిపాటి వేణు చెరుకూరి సురేంద్రబాబు పాల్గొన్నారు.

పోషకాల లోపం, తెగుళ్లపై అవగాహన

విశాలాంధ్ర-తాళ్లూరు : పోషకాల లోపం, తెగుళ్లపై అవగాహన కలిగి తేడా గుర్తించాలని తాళ్లూరు వ్యవసాయాధికారి బి. ప్రసాదరావు అన్నారు. మండలంలోని రజానగరం, మల్కాపురం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది. కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం పంటలలో అనేక లోపాలు గుర్తించి నివారణకు తగిన సూచనలు చేసారు. పశుసంవర్ధక శాఖ ఎహెచ్ ఎ రాజేష్, ఎనర్జీ అసిస్టెంట్ కె నరసింహారావు, ఫిషరీస్ అసిస్టెంట్ ఎలీషా, ఎఈఓ నాగరాజు, విఏఎ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

శంఖవరంలో మైనింగ్ సమస్యను పరిష్కరిస్తాం : కలెక్టర్

విశాలాంధ్ర-కనిగిరి : నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైను నిర్మాణం వలన కనిగిరి పట్టణ శివారు ప్రాంతమైన శంఖవరంలోని ప్రజలకు, మైనింగ్‌కు ఎదురవుతున్న సమస్యను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ శ్రీమతి.ఏ. తమీమ్ అన్సారియా హామీ ఇచ్చారు. మంగళవారం కనిగిరిలో పర్యటించిన ఆమె, స్థానిక శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి శంఖవరం వెళ్లారు. ఈ రైల్వే లైను నిర్మాణం కోసం ఏడు గృహాలను తొలగించాల్సి ఉంటుందని అధికారులు ఈ సందర్భంగా కలెక్టర్‌కు వివరించారు. సంబంధిత ఇళ్ల యజమానులు కూడా తమ పరిస్థితిని కలెక్ట రుకు చెప్పారు. దీనిపై ఆమె స్పందిస్తూ ఇళ్లకు నష్టపరిహారం ఇస్తామని, అదేవిధంగా ప్రత్యామ్నాయ నివాస స్థలాలు కూడా చూపుతామని భరోసా ఇచ్చారు. ఈ రైల్వే లైను నిర్మిస్తే సమీపం లోని మైనింగ్ ప్రాంతం లోకి వెళ్లడానికి దారి సమస్య ఎదురవుతుందని సంబంధిత క్వారీల యజమానులు చెప్పగా, ఆ ప్రాంతాన్ని కూడా కలెక్టర్ సందర్శించారు. ఎలాంటి ఇబ్బందీ లేకుండా చర్యలు తీసుకుంటామని క్వారీల యజమానులకు ఆమె హామీ ఇచ్చారు. ఈ దిశగా ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కనిగిరి పట్టణంలోనూ, శివారు ప్రాంతంలోనూ అక్రమ కట్టడాలను కూడా కలెక్టరు, ఎమ్మెల్యే పరిశీలించారు. కలెక్టరు వెంట స్థానిక తహసిల్దార్ అశోక్, ఇతర అధికారులు ఉన్నారు.

వర్షం నీటితో ఆరోగ్యం

విశాలాంధ్ర-పర్చూరు : వర్షపు నీటితో తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని సీడీపీఓ సుభద్ర తెలిపారు. పోషకాహార మాస ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఐసీడీఎస్ పర్చూరు ప్రాజెక్టు పరిధిలోని చెరుకూరు సెక్టార్ వీరన్నపాలెం -1 కేంద్రం లో సమావేశం నిర్వహించారు. గర్భిణీలు, పిల్లలు, బాలింతలకు సమతుల పౌష్టికాహారం అందించటం ద్వారా చిన్నారులు మంచి తెలివితేటలతో, దృఢంగా, సృజనాత్మకత కలిగిన పిల్లలుగా ఎదుగుతారని తెలిపారు. వర్షపు నీటిని నిల్వ చేసుకుని వాటిని తాగడం వలన అనేక ప్రయోజనాలున్నాయి అన్నారు. కార్యక్రమంలో చెరుకూరు సెక్టార్ సూపర్‌వైజర్ రాధా, అంగన్వాడి కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు, తల్లులు, బాలికలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కారుమూరులో 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర - రేపల్లె : మండలంలోని కారుమూరు గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించినట్లు రేపల్లె సబ్ డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఆర్.విజయబాబు తెలిపారు.ముఖ్యఅతిథిగా జిల్లా డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ వి.వాణిశ్రీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమం అనేది రైతులకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమమని తెలిపారు.రైతులు పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు.వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు విజయబాబు మాట్లాడుతూ ఈ పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం వారంలో ప్రతి మంగళ, బుధవారాల్లో జరుగుతుం దని తెలియజేశారు. కార్యక్రమంలో కారుమూరు గ్రామ విఆర్ఓ వెంకటేశ్వర్లురావు, గ్రామ సర్పంచి గుడి రమాదేవి,ప్రకృతి వ్యవసాయ క్లస్టర్ సామ్రాజ్యం, ఏఈఓ తేజస్విని, విఏఏ లోకేష్, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

పంట వివరాలు నమోదు చేయాలి

విశాలాంధ్ర - పర్చూరు : పంట సాగు చేసిన ప్రతి రైతు కూడా తమ పంటను ఈ- పంట నందు నమోదు చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు నాగభైరు మోహనరావు తెలియజేశారు.మండలంలోని చెరుకూరు గ్రామం వద్ద పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఏడీఏ మోహన్ రావు మాట్లాడుతూ పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే, అనివార్య కారణాలవల్ల పంట వరద ముంపుకి గురి అయిన, కరువు వచ్చిన పంట నష్టపరిహారం, ఉచిత పంటల బీమా వర్తిస్తుంది అని తెలియజేశారు.అదేవిధంగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు సంవత్సరానికి రూ.20వేల రూపాయలు నగదు ప్రభుత్వం రైతుల ఖాతాలోనికి జమ చేస్తుంది అని తెలియజేశారు. జీలుగ, జనుము, పిల్లి పెసర విత్తనాలను భూమిలో వేసుకొని పూత దశలో వాటిని భూమిలోకి కలియదున్నాలని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారిని (ఇన్‌చార్జి) ఎన్.మేరిమ్మ, లైవ్ స్టాక్ అసిస్టెంట్ నాగ సాయి కళ్యాణ్, మాజీ జడ్పీటీసీ దాసరి ఉషారాణి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జి.అంకారావు, గ్రామ వ్యవసాయ సహాయకుడు జి.నాగబాబు, రైతులు పాల్గొన్నారు.

ఇది మంచి ప్రభుత్వం : ఎమ్మెల్యే కందుల

విశాలాంధ్ర-మార్కాపురం : 'ఇది మంచి ప్రభుత్వం'' కార్యక్రమం మంగళవారం మండలంలోని పెద్ద నాగులవరం గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ "ఇది మంచి ప్రభుత్వం" అని, ప్రజా సంక్షేమమే తమ ధ్యేయమని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కందుల ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను ప్రజలకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "ఇది మంచి ప్రభుత్వం"ఎందుకంటే ఇచ్చిన మాటకు కట్టుబడి ఈ ప్రభుత్వం పెన్షన్ ను తొలి నెలలోనే రూ 4 వేలు చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదని గత ప్రభుత్వం రు 3000 పెన్షన్ చేస్తామని చెప్పి ఐదు సంవత్సరాల కాలం అందుకు తీసుకుందని వైసిపి పాలనను విమర్శించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి నిరుద్యోగ యువతకు అండగా మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టడం జరిగిందని అందుకే ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని అన్నారు. గ్రామ టీడీపీ నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రైతులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవడానికి శాస్త్రవేత్తలు సూచించిన విధంగా మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు.రాష్ట్ర ప్రభుత్వము వారిచే వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖలు సమన్వయంతో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండలంలోని తోటవారి పాలెం గ్రామంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని రైతులందరూ సద్వినియోగ పరచుకోవాలని కోరారు. అధికారులు, శాస్త్రవేత్తలు వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించే విషయాలపై, సస్య రక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు.ఏఓ సుమతి మాట్లాడుతూ ఎరువులు, పురుగు మందుల విక్రయదారుల అవకతవకలపై ఫిర్యాదు చేయడానికి రోజు మొత్తం పనిచేసే 08643 293538కి ఫోన్ చేయాలన్నారు. చీరాల మండల పరిధిలోని వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

జూదరులు అరెస్ట్

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని గుంటూరు లింగన్నపాలెం గ్రామ పొలాల్లో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ 48,500 స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు మండల ఎస్సై జి కోటయ్య తెలియజేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో అపరిచిత వ్యక్తులు ఇచ్చిన సమాచారం మేరకు పేకాట శిబిరంపై దాడి చేసినట్లు తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపా లకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని అసాంఘిక కార్యక లాపాలు నిర్వహిస్తున్న వ్యక్తులు యొక్క సమాచారాన్ని తెలియపరిచిన వారి వివరాలు గోప్యంగా ఉంచటం జరుగుతుందని తెలియజేశారు.

నూకసాని బాలాజీకి శుభాకాంక్షలు తెలిపిన దర్శి టీడీపీనాయకులు



విశాలాంధ్ర-దర్శి : టిడిపి ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ నూకసానీ బాలాజీకి రాష్ట్ర టూరిజం చైర్మన్‌గా ఎన్నికైనందుకు ఆయన కార్యాలయంలో దర్శి టిడిపి బీసీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇలాంటి పదవులు మరెన్నో అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దర్శి యాదవ సంఘం నాయకులు మోరబోయిన మురళీకృష్ణ యాదవ్. కత్తి నాగేశ్వరరావు యాదవ్. అంకాల రమణయ్య యాదవ్. పులిమి ఎల్లయ్య యాదవ్. మేటికల శ్రీనివాస యాదవ్. చిట్టిబోయిన గురవయ్య యాదవ్‌లు నుకసాని బాలాజీకి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

రఘురామకృష్ణంరాజుపై ఎఫ్ఐఆర్ నమోదు

పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన న్యాయవాదులు ప్రజాసంఘాలు

విశాలాంధ్ర - రేపల్లె : ఆర్థిక క్రిమినల్ నేర చరిత్ర కలిగినటువంటి పశ్చిమగోదావరి జిల్లా ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు ఈనెల 21న కాళ్ల మండలం ఏలూరుపాడు గ్రామంలో నాగేంద్ర స్వామి పుట్టను దర్శించుకోవ దానికి వెళ్లి అక్కడ రోడ్డుపై కట్టి ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫ్లెక్సను ఉద్దేశపూర్వకంగా అవమానించే రీతిలో స్వయంగా చించి పారవేయడమనే విష సంస్కృతిని రేపల్లె న్యాయవాదులు, ప్రజాసంఘాలు తీవ్రంగా ఖండించారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్లో రఘురామ కృష్ణంరాజుపై దేశద్రోహ చట్టం,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మేధావి స్వాతంత్ర సమరయోధుడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను అవమానపరిచిన ఉండి ఎమ్మెల్యేపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రఘురామ కృష్ణంరాజు చర్యను కూటమి పార్టీలకు చెందినటువంటి నాయకులు, కార్యకర్తలు, కేరింతల కొడుతూ ఈలలు వేయడం యావత్ జాతికి సిగ్గుచేటు చర్య అన్నారు. అంబేద్కర్ పట్ల గౌరవం ఉంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు వెంటనే రఘురామ కృష్ణంరాజుపై చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ న్యాయవాది దారం సాంబశివరావు,జైభీమ్ యాక్సెస్ జస్టిస్ రాష్ట్ర కార్యదర్శి దోవా రమేష్ రాంజీ, న్యాయవాదులు కర్రా ప్రతాప్,గుమ్మడి కుమార్ బాబు, యడ్ల గోపిరాజు,దళిత ప్రజాసంఘాల నాయకులు చెరుకూరి లక్ష్మణరావు, వాగోలు రమేష్, మాల యువసేన కార్యదర్శి పెరికల రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందని తెలిపారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని మండలంలోని తోటవారిపాలెం గ్రామ పంచాయ తీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించారు. అనంతరం మాట్లా డుతూ 100 రోజుల ఎన్డీఏ కూటమి పాలనలో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అనేక సంక్షేమ పథకా లతో ప్రజల మన్ననలు పొందార న్నారు. అవ్వ తాతల పెన్షన్ రూ.4000, వికలాంగుల పెన్షన్ రూ.6000లకు పెంచడంతో పాటు,లక్షలాదిమంది పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ల ఏర్పాటు,యువత భవిష్యత్తుకు మెగా డీఎస్సీ, ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, వరద బాధితులను ఆదుకోవడం లాంటి సంక్షేమ కార్యక్రమాలతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.నేతాజీ, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఘనంగా పౌష్టికాహార దినోత్సవం

విశాలాంధ్ర-వేటపాలెం : చిన్నపిల్లల ఆరోగ్యానికి రక్షా కవచం పోషకాహారమైనని వేటపాలెం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఏ సి డి పిఓఎం సుచిత్ర అన్నారు. వేటపాలెం రైల్వే స్టేషన్ రోడ్లో గల రోటరీ సామాజిక భవన్లో మంగళవారం పౌష్టికాహార మాస ఉత్సవాల సందర్భంగా ఆమె ప్రసంగించారు. వేటపాలెం రోటరీ క్లబ్, ఐసిడిఎస్ వేటపాలెంసెక్టర్, ఫినిష్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సభకు వేటపాలెం రోటరీ అధ్యక్షులు ఏవీ సురేష్బాబు అధ్యక్షత వహిం చారు. ఆయన మాట్లాడుతూ రోగాల రుగ్మత నుండి మనిషి బయటపడాలంటే పౌష్టికాహారమే మూలాధారమన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు పౌష్టికాహారాలతో కూడినటు వంటి వివిధ రకాల పదార్థాలు తయారు చేశారు. అందర్నీ ఆకట్టుకున్నాయి. పురుషుల పిండి వంటలు తయారు చేశారు. బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు సజ్జా పుష్పవల్లి, లీలావతి, ఫినిష్ ప్రతి నిధులు మహీదా, రాజా, రోటరీ వ్యవస్థాపక అధ్యక్షులు గొల్లపూడి సీతారాం, రోటరీ కార్యదర్శి లక్ష్మణ స్వామి, సభ్యులు బట్ట మోహన్ రావు, ప్రతి వెంకట సుబ్బారావు, కొత్తవాసు, కారంచేటి శివరామ కృష్ణ, అంగన్వాడి కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావం

విశాలాంధ్ర - రేపల్లె : తిరుమల లడ్డులో కల్తీకి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, సనాతన ధర్మాన్ని పరిరక్షి ంచాలని కమతం ఫౌండే షన్ ట్రస్టీ కమతం విజయకుమారి అన్నారు. మంగళవారం రేపల్లె మండలం లోని పిరాట్లంక గ్రామంలో వేంచేసి ఉన్న గంగానమ్మ తల్లి దేవస్థానంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 11 రోజులపాటు నిర్వహిస్తున్న ప్రాయశ్చిత దీక్షకు మద్దతుగా మహిళలు,పెద్దలు పెద్ద ఎత్తున నేడు సంఘీభావం తెలిపారు. ఈ సంధ్బంగా కమతం ఫౌండేషన్ ట్రస్టీ కమతం విజయకుమారి మాట్లాడుతూ తిరుమల ప్రసాదాన్ని భక్తులు పరమ పవిత్రంగా భావిస్తారుని,లడ్డూ తయారీలో కల్తీని కలలో కూడా ఊహించలేమన్నారు. ఈ ఘటనపై ప్రతి ఒక్కరిలో వేదన ఉంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావం తెలియచేయడం అందరి బాధ్యత,దైవానికి ఎవరి వల్ల అపచారం జరిగినా అపచారం చేసినవారికి ఆ పశ్చాత్తాప భావన లేకపోయినా లోక క్షేమం కోసం ప్రాయశ్చిత్త దీక్ష చేయాలని పవన్ కళ్యాణ్ సంకల్పించారన్నారు. కార్యక్రమంలో పిరాట్లంక గ్రామ సర్పంచ్ కమతం రమాదేవి, కమతం కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర- యద్దనపూడి : రాష్ట్ర ప్రభుత్వానికి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళ లాంటివని యద్దనపూడి మండల టీడీపీ నాయకుడు కనపర్తి నాగేశ్వరావు అన్నారు. యద్దనపూడిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం 100 రోజులు పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాడని, గత ఐదు సంవత్సరాలలో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను చెప్పిన మాట ప్రకారం ప్రస్తుతం మూడింటిని వంద రోజుల్లోనే అమల్లోకి తీసుకువచ్చిన ఘనత చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో కృష్ణకుమారి పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసరావు, సూరిశెట్టి శ్రీనివాస రావు షేక్ బాజీ జంపని వీరయ్య, పఠాన్ మస్తాన్వలి, కొండల రాయుడు, సతీష్, ఎస్ అంకమ్మరాజు, ఏ శ్రీను, హేమలత, దేవరాణి పాల్గొన్నారు.

వేణు మృతికి కొలసాని రాము నివాళులు

విశాలాంధ్ర- నిజాం పట్నం : వినాయక నిమజ్జనోత్సవంలో డీజే బాక్సుల శబ్దానికి మండలంలోని కూచినపూడి గ్రామానికి చెందిన దుంప వేణు (26) ఉన్నట్టుండి ఒక్క సారిగా కుప్పకూలిపోయి మృతి చెందాడు. విషయం తెలుసు కున్న రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము కూచినపూడిలో దుంప వేణు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఆర్థిక సహాయం అందజేశారు. చిన్న వయసులోనే దుంప వేణు మృతి చెందడం బాధాకరమని అయన విచారం వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో జనసేన నాయకులు ఉదయ్, నల్లపాటి ఎల్లయ్య, టీడీపీ కార్యకర్తలు తదితరులున్నారు.

ప్రతి ఒక్కరి ఆత్మగౌరవం సొంత ఇల్లు

విశాలాంధ్ర - కొరిశపాడు : మండలం కేంద్ర కార్యాల యం లో బాపట్ల జిల్లా కలెక్టర్ జై వెంకట మురళి ఆదేశాల నుసారం మంగళవారం మన ఇల్లు మన గౌరవం వందరోజుల లక్ష్యం కార్యక్రమంలో భాగంగా మండల అభివృద్ధి అధికారి డి సురేష్ కుమార్ అధ్యక్షతన అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి ఒక్కరికి వంద రోజుల్లో గృహాలు నిర్మించే లక్ష్యంతో ప్రభుత్వం యొక్క ఉద్దేశాన్ని ప్రజలకు తెలియజేసేలాగా సంబంధిత శాఖల అధికారులు పనిచేయాలని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారు లను గుర్తించి వ్యక్తి ఆత్మగౌర సూచికగా ఇల్లు నిర్మాణం ఎంతో ప్రాముఖ్య మైనదన్నారు. మండల స్థాయి అధికారులు ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

చీమకుర్తిలో ' ఇది మంచి ప్రభుత్వం'

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి మూడో వార్డులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ పోతురాజు అధ్యక్షతన ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో పోతురాజు మాట్లాడుతూ కొత్తగా పెన్షన్లు అర్హత సాధించినటువంటి వ్యక్తులకి ఇవ్వడం జరుగుతుందని వాటికి ఎవరైనా అర్హులు ఉన్నట్లయితే అప్లికేషన్ పెట్టుకోవచ్చని అన్నారు. టిడిపి సీనియర్ నాయకులు జిల్లా కౌన్సిలర్ కాట్రగడ్డ రమణయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 2000 నుంచి 3000 తీసుకురావడానికి రెండు సంవత్సరాలు కాలం పట్టిందని చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏప్రిల్ నుంచి పెంచుతూ 7000 రూపాయల ఒకే నెలలో ఇస్తూ ప్రతినెలా 4000 రూపాయలు వృద్ధాప్య పింఛన్ ఇవ్వటం జరిగిందని అన్నారు. టిడిపి సెక్రెటరీ అవనిగడ్డ శేషయ్య, గంగుల శివ పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

పంటలకు తెగుళ్లు సాగకుండా తగు చర్యలు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : పంటలకు తెగుళ్లు సోకకుండా తగు చర్యలు తీసుకోవాలని యర్రగొండపాలెం మండల వ్యవసాయ శాఖ అధికారి శేషారెడ్డి తెలిపారు. మంగళవారం యర్రగొండపాలెం మండలంలోని మురారిపల్లి, కాశికుంట తండా గ్రామాలలోని రైతు సేవ కేంద్రం నందు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి వి.శేషారెడ్డి, ఉద్యాన శాఖ అధికారి పి.ఆది రెడ్డి ఆయా గ్రామ రైతులతో కలిసి గ్రామాల్లో సాగు చేస్తున్న ప్రత్తి, మిరప కంది పొలాలను సందర్శించారు. టి. ఏ నిమ్మయ్య , రామయ్య ఆయా గ్రామ విఏఏ దనేశ్వర్ నాయక్, రైతులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలను తప్పనిసరిగా తనిఖీ చేయాలి

జాయింట్ కలెక్టర్ ప్రకార్ జైన్

విశాలాంధ్ర - బాపట్ల : వ్యవసాయాధికారులు ఎరువుల దుకాణాలను తప్పనిసరిగా తనిఖీ చేసి ఎరువులు అధిక ధరలకు విక్రయించే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకో వాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రకార్ జైన్ పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ పంట నమోదు ప్రక్రియ ఈ నెలాఖరులోగా పూర్తి చేయాల న్నారు. పంట నమోదు చేసిన ప్రతి రైతుకి తప్పనిసరిగా ఈ కేవైసీ చేయిం చాలన్నారు. సీసీఆర్సీ కౌలు దారులకు లోన్ అందేలా చర్యలు తీసుకోవాల న్నారు. రైతులకు పంట నష్ట పరిహారం త్వరగతిన అందించడానికి పరిహార జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వై.రామకృష్ణ, అనుబంధ శాఖల జిల్లా అధికారులు అదేవిధంగా రైతులు, మండల వ్యవసాయ అధికారులు, సహాయ వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కుంచలవారిపాలెంలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఖరీఫ్ సీజన్లో రైతులు పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం పొలం పిలుస్తోంది అని మండల వ్యవసాయ అధికారి టి.బాలాజీ గంగాధర అన్నారు. మంగళవారం ఆయన మండల పరిధిలోని కుంచలవారిపాలెం గ్రామంలో అధికారులు ప్రజాప్రతినిధులు రైతులతో కలిసి పంట పొలాలను సందర్శించి రైతులకు పలు సూచనలు అందిం చారు. ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులకు అనుగుణంగా వ్యవసాయ అధికా రులు సలహాలతో నివారించుకోవాలన్నారు. ప్రతి గ్రామంలోనూ గ్రామ సహా యకులు గ్రామ విస్తరణ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటారని వారి ద్వారా సలహాలు సూచనలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిఎ లక్ష్మీ తిరుపతమ్మ, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

కొరిశపాడులో 'ఇది మంచి ప్రభుత్వం'

విశాలాంధ్ర - కొరిశపాడు : ప్రజలకు అండగా ఉండే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని తెలుగుదేశం పార్టీ నాయకులు చెన్నుపాటి హరిబాబు అన్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం 100 రోజుల సేవా లక్ష్యాన్ని చేరుకున్న సందర్భంగా మంగళవారం దైవాల రావూరు గ్రామంలో సచివాలయం ఆవరణలో మండల అభివృద్ధి అధికారి డి.సురేష్ బాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇది మంచి ప్రభుత్వం అనే నినాదంతో పాటు రాష్ట్ర ప్రజలకు సంక్షేమం అందించే విషయంలో ముందంజలో ఉంటుందనడానికి ఈ 100 రోజుల పాలనే నిదర్శనం అని తెలుగుదేశం పార్టీ నాయకులు చెన్నుపాటి హరిబాబు అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని రాష్ట్ర మంతటా ప్రజలకు చేరువ చేసేదానికి వారి సలహాలు సూచనలు అధికా రులు అధికార కూటమి ప్రభుత్వం నాయకులు సమన్వయంతో పని చేస్తే మంచి ఫలితాలను ప్రజలకు చూపించగలిగే వినూత్న కార్యక్ర మంగా భావించాలన్నారు. చీరాల రెవెన్యూ అధికారి మాట్లాడుతూ అధికారులు ప్రభుత్వం చేసే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలకు దరి చేర్చడమేన న్నారు. నోడల్ అధికారులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ పాలన.. టీడీపీతోనే సాధ్యం

ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ప్రజా సంక్షేమ అభివృద్ధి పాలన తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అన్నారు. మంగళ వారం మండల పరిధిలోని కొండా రెడ్డిపల్లి గ్రామంలో మండలపార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తున్నట్లు వివరించారు. 100 రోజుల పాలనపై ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. అవ్వ తాతలకు పెన్షన్ పెంపుతో సంతోషం వ్యక్తం చేస్తు న్నట్లు పేర్కొన్నారు. మెగా డీఎస్సీ, అన్నా క్యాంటీన్ ఏర్పాటు, వరద బాధితులకు ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందిం చడంపై రాష్ట్రవ్యాప్తంగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనపై ప్రజలు ఇది మంచి ప్రభుత్వాన్ని పేర్కొంటున్నట్లు తెలిపారు. గతంలో వరదల సమయంలో ఏ ముఖ్యమంత్రి అందించిన విధంగా ప్రభుత్వ పరంగా సాయం అందించటంతో పాటు నిరంతరం వరద ముంపు ప్రాంతాలలో పర్యటిస్తూ అధికారులను అప్రమత్తం చేస్తూ వరద బాధితులకు సహాయ సహ కారాలు అందించటం జరిగిందని వివరించారు. కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, ఎంపీటీసీ ఉడుముల వెంకటసుబ్బారెడ్డి, దేవిరెడ్డి రఘునాథ్ కాశిరెడ్డి, సర్పంచ్ కరుకూరి దేవ కరుణమ్మ, ఎంపీడీవో లలిత కుమారి, తహసీల్దార్ దిలీప్ కుమార్, సుమిత్ర తిరుపతిరెడ్డి సచివాల యం సిబ్బంది, అధికారులు ఎన్డీఏ కూటమి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నరసాయపాలెంలో ఇది మంచి ప్రభుత్వం

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : మండలంలోని నరసాయపాలెం గ్రామంలో కూటమి ప్రభుత్వం వచ్చి వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పాల్గొన్నారు. గడపగడపకు తిరిగి 100 రోజుల ప్రభుత్వం గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే నరేంద్రవర్మ రాజు మాట్లా డుతూ 100 రోజుల పాలనలో 100కుపైగా అభి వృద్ధి పనులపై దృష్టి పెట్టిన ప్రభుత్వం అన్నారు. నాయకుల్లాగా కాకుండా సేవకుల్లాగా పని చేస్తాం కాబట్టే ఇది మంచి ప్రభుత్వం అన్నారు. గత ఐదు సంవత్సరాల పరిస్థితులు చూసిన రాష్ట్ర ప్రజలు జగన్ పాలన పట్ల విసుగు చెంది ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడవాలి అంటే సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నారా చంద్రబాబు నాయుడుకి కూటమి పార్టీలకు పూర్తి అధికారం అందించారని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. 40 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ చరిత్ర గల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి పథంలోకి తీసుకువెళు తున్నారన్నారు. వరదల్లో చిక్కుకున్న ప్రజల కోసం దాదాపు 10 రోజుల పాటు దగ్గరుండి వారికి సేవలు అందించిన గొప్ప వ్యక్తి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. వృద్ధులకు అవ్వ తాతలకు పింఛన్లు ఒకేసారి రూ. 1000 పెంచి రూ. 4 వేలు ఇవ్వడం ఒకటైతే, మొదటి నెల ఒక్కొక్కరికీ రూ. 7000లు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ. 4,408 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనే తిరుగులేని చరిత్ర సృష్టించారన్నారు. కార్యక్రమంలో జనసేన సమన్వ యకర్త నామ శివనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివ రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు జెట్టి దినేష్, మాజీ ఎంపిపి మానం విజేత, కృషి బాబు, చెన్నుపాటి కిషోర్, ఎం.డి.ఓ. బాబురావు, ఈ.ఓ.పి.ఆర్.డి శరత్, మోహన్‌రావు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' అవినీతిపై లెక్కతేల్చరే?

మేడికొండ మురళీ, చీర్వానుప్పలపాడు

పీకా బైరాగి, టీడీపీ ఎస్సీ సెల్ నాయకుడు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : పేదలకు పనికి భరోసా ఇచ్చే ఉపాధి హామీ పథకం అవినీతి అధికారులకు కల్పతరువుగా మారింది. ఇప్పటికే ఆ శాఖ ఉన్నతాధికారులపై జిల్లాస్థాయిలో విచారణ జరుగుతోంది. అయితే ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా..? అన్న చందంగా మండల స్థాయిలోనూ అధికారులు ఎస్ఏల ద్వారా పనుల గుర్తింపు తదితర అంశాల్లో అవినీతికి పాల్పడ్డారు. దీనిపై, కలెక్టర్కు ఉన్నతాధికారులకు పలువురు బాధితుల ఫిర్యాదు. చేశారు. అయితే తమ శాఖలో ఇవన్నీ మామూలే అంటూ ఆ శాఖ అధికారులు నిస్సిగ్గుగా వ్యవహరించడం గమనార్హం. నాగులు ప్పలపాడు మండలంలో ఉపాధి హామీ పథకం అమలులో గతంలో భారీ అవకతవకలు చోటుచేసు కొన్నాయి. నేరుగా ఎఫ్ఏలను బెదిరించి ఏపీవో రవికుమార్, కంప్యూటర్ ఆపరేటర్, ఇతర సిబ్బంది అక్రమ వసూళ్లకు పాల్పడ్డారు. నగదు కూడా నేరుగా ఫోన్పేల ద్వారా వసూలు చేశారు. ఇది అక్రమమని తెలిసినప్పటికీ, ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించడం లేదు. ఉన్నతాధికారులు కూడా ఈ అవినీతిలో భాగస్వాములే అనే విమర్శలు వినిపిస్తున్నాయి.

మచ్చుకకు కొన్ని ఉదాహరణలు : మండలంలోని ఒబన్నపాలెం ఫీల్డ్ అసిస్టెంట్ వద్ద ఉన్న ఏపీవో రవికుమార్ రూ. 10వేలు ఇవ్వాలని వసూలు చేశాడు. నేరుగా నగదును తాను తీసుకోకుండా కంప్యూటర్ ఆపరేటర్ ఫోన్పేకు వల్భూరి పద్మజ 9959917697 నంబరుకు వసూలు చేశాడు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వెళ్లినప్పటికీ, వారి నుంచి స్పందన కరువైంది. అదే నంబరుకు చీర్వానుప్పలపాడు సర్పంచ్ కుమారుడు మేడికొండ మురళీ నుంచి కూడా అక్రమంగా వసూలు చేశారు. పండ్లతోట సాగులో రికవరీ అంటూ రూ.20 వేలు అక్రమంగా వసూలు చేశారు. ఇక ఏపీవో రవికుమార్ ఫోన్పే నంబరు 9121269 792 నంబరుద్వారా అక్రమ వసూలుకు పాల్ప డ్డారు. పలు గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు వద్ద నుంచి ఆ నంబరుకు అక్రమంగా నగదు వసూలు చేశారు.

ఫిర్యాదులు లెక్కచేయని వైనం : ఆయనపై అనేక ఫిర్యాదులున్నప్పటికీ, ఇవన్నీ తమ శాఖలో మామూలే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఇక ఉన్నతాధికారులు కూడా అందుకు తగ్గట్టుగానే వ్యవహరిస్తున్నారు. అక్కడి అవినీతిని విశాలాంధ్ర ఇటీవల తగు ఆధారాలతో ప్రచురించింది. అయినప్పటికీ, స్పందన లేదు. బాధితులైన పలువురు ఫీల్డ్ అసిస్టెంట్లు, స్థానికులు కలెక్టర్, పీడీలకు లేఖలు రాశారు. అయినప్పటికీ, వారి నుంచి స్పందన రావడం లేదు. గత వైసీపీ హయాంలో జిల్లా వ్యాప్తంగా ఇలాంటి అక్రమాలు చోటుచేసుకొన్నాయని ఆరోపణలున్నాయి. దీనిపై ఇప్పటికే విచారణ జరుగుతుండగా, పైన వాళ్లతో పోల్చుకొంటే తమదు ఏ పాటి అని కిందివారు నిసిగ్గుగా వ్యవహరించడం గమనార్హం.

రికవరీ పేరు చెప్పి వసూలు చేశారు.. మేడికొండ మురళీ, చీర్వానుప్పలపాడు : నేను గతంలో జామ తోట సాగు చేశాను. మొక్కలు వేశాను. పండ్లతోటల ప్రోత్సాహకం కింద రూ. 24 వేలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు ఇచ్చారు. అయితే కరోనా సమయంలో మొక్కలు చనిపోయాయి. దీనిపై రికవరీ పేరుతో నా వద్ద నుంచి రూ.20 వేలు కంప్యూటర్ ఆపరేటర్ ద్వారా వసూలు చేశారు. ఆ నిధులు ప్రభుత్వానికి చెల్లించలేదు. అయితే నా ప్రమేయం లేకుండా నా పేరుతో మరో ఐడీ క్రియేట్ చేసి మొక్కలు పెంచినట్లు చూపుతున్నారు.

అవినీతి అధికారులను తక్షణం తొలగించాలి- టీడీపీ ఎస్సీ సెల్ నాయకుడు : అవినీతి అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలి. ఏపీవో రవికుమార్పై గతంలోనూ అనేక ఆరోపణలు వచ్చాయి. అయినా చర్య తీసుకోలేదు. ప్రస్తుతం కూడా కొత్త ఆర్థిక సంవత్సరంలో సరైన పనులు గుర్తించ లేదు. దీంతో గ్రామాల్లో పనులు ఉండడం లేదు. తద్వారా ఆ ప్రభావం మండలం మొత్తం మీద పడుతుంది. ఉన్నతాధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలి.